# Namasthe Telangana

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్ల భర్తీకి గ్రీన్‌సిగ్నల్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్ల భర్తీకి ఇంటర్‌బోర్డు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పదవీ విరమణ చేసిన అధ్యాపకులను గెస్ట్ లెక్చరర్లుగా నియమించుకోవడానికి అంగీకారం తెలిపింది. ఒక క్లాసుకు రూ.150 చొప్పున నెలకు రూ.10 వేలకు మించకుండా వేతనాలు ఇవ్వాలని పేర్కొంది. ఈ మేరకు ఇంటర్‌బోర్డు కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు.